పల్లెలో అభివృద్ధి పరవళ్లు



మేదరవీధిలో నూతనంగా నిర్మించిన డాక్టర్.వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్



సొసైటీకాలనీలో ఆధునీకరించిన మున్సిపల్ పార్కు

ఇదిగో.. మార్పు

- వైఎస్సార్ సీపీ పాలనలో మారిన మదనపల్లె మున్సిపాలిటీ
- ఐదేళ్లలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- టీడీపీ పాలనలో అంతులేని అవినీతి, వేలకోట్ల ప్రజాధనం లూటీ

మదనపల్లె : మున్సిపాలిటీలో అభివృద్ధి గురించి చెప్పుకోవాలంటే... వైఎస్సార్ సీపీ పాలనకు ముందు, తర్వాత అంటూ మొదలుపెట్టాలి. టీడీపీ పాలనలో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన మదనపల్లె మున్సిపాలిటీ.. వైఎస్సార్ సీపీ పాలనలో సర్వతో ముఖాభివృద్ధి చెందింది. టీడీపీ పాలకులు సాగించిన నీటిదోపిడీ, పారిశుధ్యకార్మికుల పేరుతో దోపిడీ, ప్రతి పనికీ ఫిక్స్‌డ్ రేటుతో సాగిన మున్సిపల్ పాలన.. జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి బాట పట్టింది. పేదవాడి సొంతింటి కలను సాకారం చేసే దిశగా మున్సిపాలిటీలో ఇళ్లు లేని నిరుపేదలు 7,112 మందికి గృహయోగం కలిగింది. 1,872 మంది లబ్ధిదారులకు బహిరంగ మార్కెట్లో రూ.20లక్షల విలువచేసే టిడ్కో గృహాలు కేవలం ఒక రూపాయికే అందాయి. పట్టణ ప్రజల తాగునీటి సమస్యను తీర్చే క్రమంలో రూ.1.80 కోట్లతో... 30 బోర్లు వేయడంతో పాటు పైప్‌లైన్ వేశారు. రూ.80లక్షల వ్యయంతో 9 ఆర్వో ప్లాంట్ల ద్వారా ప్రజలకు ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా జరుగుతోంది. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం చిప్పిలి, గుట్టకిందవారిపల్లెలో అసంపూర్తిగా ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌ల నిర్మాణం పూర్తికి రూ.17.67 కోట్లతో అమృత్ 2.0 కింద ప్రతిపాదనలు తయారుచేసి, సాంకేతిక మంజూరుకు పంపడం జరిగింది. శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జాచేసి, అమాయకులైన చేనేతలకు, టమాటా మార్కెట్ హమాలీ లకు విక్రయించి టీడీపీ నాయకులు కోట్లు ఆర్జిస్తే.. పేదలు నిర్మించుకున్న కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసి, వీధిదీపాలు, వీధికుళాయిలు తదితర మౌలికవసతులను కల్పించడం జరిగింది. రూ.9కోట్లతో సింగిల్ ప్యాకేజీ కింద బీటీ, సీసీ రోడ్లు వేయడంతో పాటుగా, రూ.80లక్షల వ్యయంతో 12 కాలువల నిర్మాణం జరిగింది. గడప గడపకు మన కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన 171 అభివృద్ధి పనులకు రూ.8.60 కోట్లతో పనులు జరుగుతున్నాయి. కోమటివానిచెరువు పునరుద్ధరణకు రూ.3.58 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తిచేశారు. మదనపల్లెను స్వచ్ఛపట్టణంగా తీర్చిదిద్దేందుకు, ఇంటింటి చెత్త సేకరణ కోసం 62,400 బిన్స్ కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేశారు. క్లాప్ కార్యక్రమంలో రూ.2.20 కోట్లతో 15 వాహనాలను ఇంటింటి చెత్త సేకరణకు వినియోగిస్తున్నారు. పట్టణంలోని హిందూ శ్మశానవాటికలో అంతిమసంస్కారాలు నిర్వహించుకునేందుకు రూ.1.36 కోట్లతో గ్యాస్ క్రిమిటోరియం(దహనవాటిక) ఏర్పాటుతో పాటు వసతులు కల్పించారు. పట్టణ ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు రూ.5.20 కోట్లతో మేదరవీధి, మోతీనగర్, ఇందిరానగర్, అమ్మచెరువుమిట్ట ప్రాంతాల్లో 4 వైఎస్సార్ అర్బన్‌హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం జరిగింది. పట్టణంలోని ఎస్‌బీఆర్‌పార్కు, సొసైటీకాలనీ పార్కులను అభివృద్ధి చేసి పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆటపరికరాలు, వాకర్స్‌కు వీలుగా వాకింగ్‌ట్రాక్‌లు ఏర్పాటుచేశారు. టిప్పుసుల్తాన్ మైదానంలోని వక్ఫ్‌భూముల పరిరక్షణకు రూ.2కోట్లతో కాంపౌండ్ వాల్ నిర్మించడం జరిగింది.


గొల్లపల్లె రింగ్‌రోడ్డు నుంచి చౌడేశ్వరి సర్కిల్ వరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వేసిన బీటీ రోడ్డు


జిల్లా ఆస్పత్రిలో ఆధునికీకరణలో భాగంగా నిర్మాణం జరుపుకుంటున్న అదనపు గదులు


రూ.2 కోట్లతో టిప్పుసుల్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు


చౌడేశ్వరి సర్కిల్ నుంచి శ్రీవారినగర్‌కు ఏర్పాటుచేసిన లింక్‌రోడ్డు

క్లుప్తంగా

నేడు పీటీఎం నుంచి భారీ ర్యాలీ

పెద్దతిప్పసముద్రం: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి ర్యాలీ ప్రారంభమై మద్దయ్యగారిపల్లి, ములకలచెరువు, తంబళ్ళపల్లి, అంగళ్ళు మీదుగా బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ నుంచి బీసీ కాలనీ వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు, నామినేటెడ్ పదవులు కలిగిన నాయకులందరూ హాజరై ర్యాలీని విజయవంతం చేయాలని పాగొండ ఖలీల్ కోరారు.

మెషిన్ లర్నింగ్‌తో మధుమేహంపై అంచనా


ప్రతిభ చాటిన ప్రొఫెసర్లు, విద్యార్థులు

కురబలకోట: మెషిన్ లర్నింగ్‌తో మధుమేహంపై ముందుగా అంచనా వేయవచ్చని అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మెషిన్ లర్నింగ్‌తో మధుమేహంపై అంచనా వేయడంపై తమ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు తమిళనాడులోని మెట్టాలలోని లోయాలా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్సులో ప్రతిభ కనపరిచారన్నారు. దీనిపై పేపర్ ప్రజంటేషన్ ఇచ్చారన్నారు. మధుమేహం వస్తుందో..రాదో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ఉపయోగించి తెలుసుకోవచ్చన్నారు. ఇందుకు అసిస్టెంట్ ప్రొఫెసర్లు శాయిజ్ అహ్మద్, ఉష, కుమార్‌కు ఉత్తమ పేపర్ ప్రజంటేషన్‌కు ఉత్తమ అవార్డు అలభించిందన్నారు. ఆరోగ్య చరిత్ర, జీవనశైలి, తీసుకునే ఆహారం, వ్యాయామం వంటి విభిన్న విషయాలను పరిశీలించడం ద్వారా ముందుగా తెలుసుకోవచ్చన్నారు.

పీవీరావు ఆశయాలు కొనసాగిద్దాం

పీలేరు : మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పి.వి.రావు ఆశయాలను కొనసాగిద్దామని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.ధరణికుమార్ అన్నారు. శుక్రవారం పీలేరులో పి.వి. రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల అభ్యున్నతికి పి.వి.రావు విశేష కృషి చేశారు. నిరంతరం అంబేద్కరిజాన్ని నిలబెట్టడానికి పరితపించిన గొప్ప యోధుడని తెలిపారు.

ఎన్నికల విధులకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

పీలేరురూరల్ : ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులకు సౌలభ్యంగా పీలేరు డిపో నుంచి రైల్వేకోడూరు, పలమనేరు, కుప్పంకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం బి.కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 4.30 గంటలకు పీలేరు నుంచి బస్సులు బయలుదేరి వెళుతాయన్నారు. ఉద్యోగులు ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకుని సర్వీసు నెంబర్లు రైల్వే కోడూరుకు 97867, పలమనేరుకు 978677, కుప్పంకు 96859పై టిక్కెట్లు పొందాలని కోరారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

తంబళ్లపల్లె: స్థానిక వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో 2024–25 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసై, ఇంటర్మీడియట్ పాస్/ఫెయిల్ అయిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫిట్టర్–40 సీట్లు, ఎలక్ట్రీషియన్–40, సివిల్ ట్రేడ్–24 సీట్లు ఉన్నాయన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకుని, జూన్ 10వతేదీలోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఐటీఐ కార్యాలయంలో అధికారులతో వెరిఫికేషన్ చే యించుకోవాలని సూచించారు.

వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

– మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి


రామసముద్రంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయి తిప్పారెడ్డి

రామసముద్రం: వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు కొనసాగించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయి తిప్పారెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన రామసముద్రంలో పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. రాబోవు అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి , ఎమ్మెల్యేగా నిస్సార్ అహమ్మద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అధికార దాహంతో తప్పుడు మేనిఫెస్టో విడుదల చేసిన చంద్రబాబును నమ్మవద్దని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై రెండుఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌గౌడు, మస్తాన్, దర్శన్ , సమి, కృష్ణప్ప, శివ, నారాయణస్వామి, ఉదయ్, ఇమ్రాన్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి..మరింత అభివృద్ధి చేస్తాం

- టీడీపీ బూటకపు హామీలను నమ్మొద్దు
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్


నక్కలదిన్నెలో వైఎస్సార్ సీపీకి ఓటేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో మదనపల్లె నియోజకవర్గంలో గణనీయమైన అభివృద్ధి జరిగింది. ప్రజలంతా మరోసారి ఆదరించి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 25, 24, 13, 6, 29, 5 వార్డుల్లోని నక్కలదిన్నె, గాంధీపురం, ఎంఎల్‌ఎల్ ఆస్పత్రి, గొల్లపల్లె రింగ్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల కౌన్సిలర్లు ఈశ్వర్‌నాయక్, జి.రేణుకమ్మ, ఎస్.ఫర్జానా, కే.ప్రసాద్‌బాబు, డిష్‌రామకృష్ణారెడ్డి, పి.మౌనిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికీ అందిన లబ్ధిని వివరించారు. జగనన్న ప్రభుత్వంలో అందిన సంక్షేమం, అభివృద్ధి అలాగే కొనసాగాలంటే మళ్లీ ఆయనను అధికారంలోకి తేవాలని, అందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేయాలన్నారు. ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు సూపర్‌సిక్స్ పేరుతో ప్రజలను మరోమారు మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు ఆయన మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. 59నెలల వైఎస్సార్ సీపీ పాలనలో సీఎం వైఎస్.జగన్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేసి చూపించాడన్నారు. మదనపల్లెలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఆధునికీకరణ, బీటీ కళాశాలను ప్రభుత్వపరం చేయడం, అనిబిసెంట్ యూనివర్శిటీగా మార్పు, కేంద్రీయ విద్యాలయం, మదనపల్లె–తిరుపతి ఫోర్‌లేన్, మదనపల్లె–ములకలచెరువు రోడ్డు విస్తరణ పనులు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తారురోడ్లు, మౌలికవసతుల కల్పన, ప్రతి గ్రామంలోనూ కోట్ల రూపాయలు విలువ చేసే శాశ్వత భవనాలు ఏర్పాటయ్యాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఇలాంటి అభివృద్ధి ఎప్పుడైనా జరిగిందా...? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినైన తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డిష్‌రమణ, సర్పంచ్ శరత్‌రెడ్డి, నాయకులు డాక్టర్.అనిల్‌కుమార్‌రెడ్డి, మస్తాన్‌ఖాన్, మయూరిరఘునాథరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కృష్ణగోపాల్‌నాయక్, వినుతాభాయి, మంజుల, పసుపురవి, రహీం, కరాటే ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం..ఆశీర్వదించండి

- కృష్ణా జలాలతో సాగునీటి కష్టాలు తీరుస్తా
- ప్రజలకు ఎంపీ మిథున్‌రెడ్డి వీడియో సందేశం


ఎంపీ మిథున్‌రెడ్డి

బి.కొత్తకోట: గత ఎన్నికల్లో మీరు ఓట్లు వేసి గెలిపించినందుకు తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే భాగ్యం కల్పించారని, మళ్లీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు ప్రజలు ఆశీర్వాదం ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ.మిథున్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఓ వీడియో సందేశం పంపారు. అందులో..ప్రతిపల్లెకు తారురోడ్లు, సీసీరోడ్లు, నీటి సౌకర్యం కల్పించామన్నారు. జరిగిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారు.. ఇప్పటికీ ప్రతి గ్రామంలో పనులు వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. వైఎస్సార్‌జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి తంబళ్లపల్లెకు పైప్‌లైన్ ద్వారా కృష్ణా జలాలను రప్పిస్తామని చెప్పారు. ముదివేడు రిజర్వాయర్‌కు రెండు టీఎంసీల నీటిని తరలిస్తామని, అన్ని చెరువులను నీటిని తరలించి నింపుతామని చెప్పారు. రైతాంగానికి సాగునీటి ఇబ్బంది ఉండదని చెప్పారు. వేల కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టు పుంగనూరు ఉపకాలువ వెడల్పు పనులు జరుగుతాయని చెప్పారు. ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడం కోసం చేపట్టిన వాటర్‌గ్రిడ్ ద్వారా కొత్తగా నీటి ట్యాంకులు నిర్మించి పైప్‌లైన్ ద్వారా ఇంటింటికి మంచినీటిని అందిస్తామన్నారు. మల్లయ్యకొండ ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో ప్రజలు, భక్తులు చూస్తున్నారని అన్నారు. నాడు–నేడు పనులు, ములకలచెరువు–మదనపల్లె జాతీయరహదారి అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నట్లు చెప్పారు. ఇలా ఎన్నో అభివృద్ధి పనులను వేలకోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. తంబళ్లపల్లెలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు ఎంపీగా తనకు, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డికి ఓట్లు వేసి గెలిపించడం వల్లే అభివృద్ధి చేయగలిగామని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన తంబళ్లపల్లె ప్రజలు మరోమారు వైఎస్సార్‌సీపీకి ఓట్లువేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడం ద్వారా మరోసారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు అండగా నిలిచి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్ సీపీని ఆదరించండి




నిమ్మనపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న మండల కన్వీనర్ సదాశివరెడ్డి, నాయకులు , తంబళ్లపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నిమ్మనపల్లె : సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కే. సదాశివరెడ్డి అన్నారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి నిమ్మనపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంతో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికలలో రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలనికోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మేలు చేసిందన్నారు.వైయస్ఆర్సీపీ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని,ఓటుతో జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, రెడ్డి భాస్కర్, శ్యాం ప్రసాద్, మౌలా, సర్దార్, దామోదర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

రామసముద్రం: వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. శుక్రవారం రామసముద్రం, కెసి.పల్లి, ఆర్.నడింపల్లి , మినికి, చొక్కాండ్లపల్లి, అరికెల, కాప్పల్లె, రాగిమాకులపల్లె, మూగవాడి తదితర పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిధున్‌రెడ్డిలను గెలిపించాలని గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ కుసుమకుమారి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ భాస్కర్‌గౌడు, గెవన్న, సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, తిప్పరాజు, సుబోస్, జయరామిరెడ్డి, బుడ్డారెడ్డి,బాబా, గొల్లపల్లి నాగరాజ, దర్శన్‌రెడ్డి, భాస్కర్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: మండలంలోని జుంజరపెంట గ్రామ పంచాయతీలో సర్పంచు భూదేవి ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం జరిగింది. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులు చంద్రాయుడు, రమణారెడ్డి పాల్గొన్నారు.


రామసముద్రంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కుసుమకుమారి , నాయకులు


అరికెలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించండి


పెద్దతిప్పసముద్రం : రంగసముద్రంలో ప్రచారం చేస్తున్న నాయకులు


బురకాయలకోటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పెద్దతిప్పసముద్రం: ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండా సిద్దార్థ ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం ఆయన రంగసముద్రం పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిల చొరవతో నియోజకవర్గం అంతా తారు రోడ్లు వేశారన్నారు. తమ గ్రామాలకు మంచి చేసిన పాలకుల రుణం తీర్చుకుందామని ప్రజలకు సూచించారు. ఆయన వెంట సర్పంచ్ బొక్కసం శివ, ఎంపీటీసీ చాప సుజాత, వాటర్‌షెడ్ చైర్మన్ సుబ్రమణ్యంతో పాటు స్థానిక నాయకులు రామిరెడ్డి, చలపతి, సుధాకర్, సుబ్రమణ్యం,కొండా అర్జున్, సుబ్రమణ్యం, కిట్ట, హిదాయత్, సుబ్బు,రామాంజులు,రాముడు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

ములకలచెరువు : నియోజవర్గ వ్యాప్తంగా అభివృద్ధిని చూసి మరోసారి వైఎస్ఆర్ సీపీని ఆదరించాలని బురకాయలకోట సర్పంచ్ వై విజయమ్మ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం పంచాయతీలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మిథున్‌రెడ్డి, ద్వారకనాథర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ముమ్మరంగా ప్రచారం

పెద్దమండ్యం: పెద్దమండ్యం, ముసలికుంట, రామానాయక్‌తండా గ్రామాలలో శుక్రవారం వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రామానాయక్‌తండా, దట్టేనాయక్‌తండా, బండకిందతండా, చదివేవాండ్లపల్లె, గోనుపోతులతాండా, పెద్దమండ్యంలో మహిళలు, యువకులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జడ్పీటీసీ పీరమ్మ, మాజీ ఎంపీపీలు టి రెడ్డిశేఖరరెడ్డి, పి. ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు టి జయమ్మ, శిరీష, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్తు కోసం ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలి

తంబళ్లపల్లె: భావితరాల భవిష్యత్తు కోసం ఫ్యాను గుర్తుకు ఓట్లువేసి వైఎస్సార్‌సీపీని అధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, సర్పంచు జ్యోతి కోరారు. శుక్రవారం మర్రిమాకులపల్లె పంచాయితీలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న సంక్షేమ పాలనలో ప్రతి గడపకు అందిన సంక్షేమ పథకాలు, మండలం , పంచాయితీలో జరిగిన అభివృద్ధి జరిగిన వివరాలు తీరుపై వివరిస్తూ మరోమారు ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డిలను గెలిపించాలన్నారు. మల్లప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.


పెద్దమండ్యం : బండకిందతండాలో ఇంటింటా ప్రచారం


తంబళ్లపల్లె: ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్న సర్పంచ్ జ్యోతి